
Read India
An imprint of Pratham Books

# మన అందాల ప్రపంచం

హర్మిందర్ ఓహరీ



RGF Pratham
SERIES

Original Story (*English*)
Our Wonderful World by Herminder Ohri
© Pratham Books, 2010

First Telugu Edition: 2010

Illustrations: Herminder Ohri & Baaraan Ijlal
Design: Moonis Ijlal
Telugu Translation: Radha Viswanath

ISBN: 81-8263-678-7

Registered Office:
PRATHAM BOOKS
633-634, 4th "C" Main, 6th 'B' Cross,
OMBR Layout, Banaswadi,
Bangalore 560 043
✆ +91 80 25420925 / 42052574

Regional Office:
New Delhi ✆ +91 11 41042483

Typesetting and Layout by:
Pratham Books, New Delhi

Printed by:
Pentaplus Printers Pvt. Ltd., Bangalore

Published by:
Pratham Books
www.prathambooks.org



Some rights reserved. This book is CC-BY-3.0 licensed.
Full terms of use and attribution available at:
http://www.prathambooks.org/cc

# మన అందాల ప్రపంచం


రచన
హర్మిందర్ ఓహరీ




చిత్రలేఖనము
హర్మిందర్ ఓహరీ
బొరాన్ ఇజ్లొల్

తెలుగు అనువాదం
రాధా విశ్వనాథ్


ఇది చాలా పాత మాట, అప్పుడు ఈ భూమీ్మద మనుష్యులు నివశించే వారు కాదు. అప్పుడు ఈ ప్రపంచాన్ని నిర్మించిన సృష్టికర్త అనుకున్నాడు "ఈ ప్రపంచాన్ని రక్షించగల ఒక కాపలాదారు నాకు కావాలి" అని.




సింహం పెద్దగా గర్జిస్తూ అంది
“దీనికి ఏమి అవసరం ఉంది?
నేను అడవికి రాజుని నేనే ఈ
ప్రపంచమంతటినీ రక్షిస్తాను.”




అప్పుడు ఏనుగు తలాడిస్తు అంది, "ప్రభూ, మీరు నన్ను ఇంత పెద్ద శరీరంతో, ఠీవీగా ఉండేలా సృ-ష్టించారు. అందుచేత ఈ పనికి నేనే తగుదును."



హేలే చేప అడిగింది  "వీళ్ళంతా నీళ్ళలో ఈదగలరా?
సముద్రంలోని ఇతర చేపలు, మిగతా ప్రాణుల్నీ వీళ్ళు రక్షించగలరా?
నేను సముద్రానికి రాణిని. భూమ్మీద ఏం జరుగుతుందో
చూడాలంటే, నేను తల పైకెత్తి చూడగలను."




తన చురకత్తుల్లాంటి వాడి పళ్ళే, ప్రపంచపు రక్షణకు పనికొస్తాయని
ఫార్మ్ చేప తన నమ్మకాన్ని వెలిబుచ్చింది.




గ్రద్ద, నవ్వుతూ అంది "జంతువులు భూమ్మీదనే దృష్టి పెట్టగలవు.
హేలే చేప, షార్క్ చేప నీటి మీద ధ్యాస పెట్టగలవు.
కాని నేనైతే పైన ఎగురుతూ, భూమి, నీరు, ఆకాశం మూడింటిపైన
దృష్టి పెట్టగలను."






సృష్టికర్త అందరి మాటలు శ్రద్ధగా విన్నాడు. ఆయన అన్నాడు "నేను మనిషిని తయారు చేస్తాను" అని. జంతువులన్నీ ఆలోచనలు పడ్డాయి. అసలు ఈ మనిషి యొక్క రంగు, రూపం ఎలా ఉంటాయి అని! అతనికి రెక్కలు ఉంటాయా? అతను సింహంలా పరుగెట్టగలడా? అతను చేపలా ఈదగలడా? లేక గ్రద్దలా ఆకాశంలో పైకి ఎగరగలడా?

సూర్యుడు అస్తమించాడు. రాత్రి అయ్యింది. సృష్టికర్త మొదట ఒక స్త్రీని, ఒక పురుషుని సృష్టించాడు. వారి కళ్ళల్లో తారల కాంతుల్ని నింపాడు. నల్లటి మేఘాల్లాంటి జట్టు తయారు చేసాడు. చంద్రుడిలా తెల్లగా ఉండే గోళ్ళని, పళ్ళని వారికి అమర్చాడు. బలమైన కాళ్ళు, చురుకైన బుద్ధి, రకరకాల వస్తువులు తయారు చేసే చేతులు వారికి ఉన్నాయి.




రాత్రి జరిగి ఉదయం అయ్యింది, అప్పుడు సృష్టికర్త రెండవ జంటను తయారు చేసాడు. వారి శరీర చర్మంలో ఉదయపు తెలుపు కాంతిని, వారి కళ్ళల్లో ఆకాశపు నీలి రంగుని నింపాడు. సూర్యుని బంగారు కిరణాల కాంతితో వారి జట్టులో మెరుపులు నింపాడు.



అప్పటికి మధ్యాహ్నం అయ్యింది. సూర్యుడు తన వేడితో తపింప చేస్తున్నాడు. మండు టెండ తన పసుపు పచ్చటి మెరుపుల బాణాల్ని కురిపిస్తోంది. ఆ పసుపు పచ్చటి కాంతిని మలచి, మధ్యాహ్నపు చిక్కటి నీడ నుండి జుట్టు తయారు చేసి, నల్లటి వాలు కన్నులు అమర్చి, తన మూడవ జంటను తయారు చేసాడు సృష్టికర్త. వాళ్ళు సూర్యుడ్ని చూడడానికి కళ్ళు చికిలించనక్కరలేదు.



సాయంత్రం అయ్యింది. సృష్టికర్త ముదురు నీలపు ఆకాశం క్రింద నుంచి తొంగి చూస్తున్నాడు. ఆఖరుగా నాల్గవ జంటని, తడిసిన మట్టి రంగు శరీరాలతో తయారు చేసాడు. వారికి రాత్రిలాంటి నల్లటి చర్మాన్ని ఇచ్చాడు, ముత్యాల్లాంటి పళ్ళు, పెద్ద పెద్ద కన్నులు, అందమైన ముక్కు కలిగి, శ్యామల వర్ణం కలిగిన స్త్రీ, పురుషులు తయారయ్యారు.




జంతువులన్నీ ఆశ్చర్యంతో, ఈ మనుష్యుల తయారీని చూస్తూ ఉండిపోయాయి. వారు తమ రెండు కాళ్ళ మీద నిలబడి ఉన్నారు. వారి శరీరాల మీద రెక్కలూ లేవు, జుట్టూ లేదు, సింహం గర్జిస్తూ అంది "నేను వీళ్ళ కంటే వేగంగా పరుగెత్తగలను. నేను పంజా విసిరానంటే వీరు తట్టుకోగలరా?"




జీబ్రా అంది “కనీసం చారలు ఉన్నా బాగుండి పోను” జంతువులన్నీ, మనుష్యుల కన్నా తాము అందంగా ఉన్నామని అనుకున్నాయి. ఏనుగు అంది “నా శరీరపు బూడిద రంగు ఇంతకంటే అందంగా లేదూ...” చిరుత పులి అంది “వీరి శరీరం మీద నాలుగయిదు మచ్చలుంటే బాగుండేది.”



వారి చిన్న చిన్న పళ్ళు
చూసి షార్క్ చేప
నవ్వడం మొదలెట్టింది
"హ! హ! వీళ్ళు
అసలు ఎలా
ఈదుతారు? వీళ్ళు
మనల్ని ఏం
రక్షిస్తారు?" పెద్ద
చేపలు, చిన్న చేపలు
అన్నీ నవ్వుకుంటూ
నీళ్ళల్లో మునకలు
వెయ్యడం
మొదలెట్టాయి. వాటి
వెనక్కాల నవ్వుల
బుడగలు వదలడం
మొదలు పెట్టాయి.






సృష్టికర్త చిన్నగా చిరునవ్వు నవ్వాడు. "మీరంతా భయపడకండి. మనుష్యులు మిమ్మల్ని చూసి, పరుగెత్తడం, నవ్వడం, ఆడడం, ఈదడం అన్నీ నేర్చుకుంటారు. మీ శరీరాల మీద ఉన్న మచ్చల్లాంటివి, గీతల్లాంటివి, వారి రంగు రంగుల బట్టల మీద ధరిస్తారు. తన చురుకైన బుద్ధిని ఉపయోగించి, తనని ఆకాశపు ఎత్తుల్లోకి, సముద్రపు లోతుల్లోకి తీసుకుని వెళ్ళగలిగిన సాధనాలనీ, ఉపకరణాలనీ తయారు చేస్తారు. మీ అందరి సహకారంతో, వారు ప్రపంచంలోని ప్రతి ఒక్క ప్రాణిని రక్షించగలరు. సముద్రంలోని జంతువులన్నీ, వృక్షాలనీ, పశువులనీ, పక్షులనీ, అందరినీ రక్షించగలరు."

రండి, మనందరం కలిసి ఈ అందమైన ప్రపంచాన్ని రక్షించేందుకు ప్రతిజ్ఞ చేద్దాం.





సృష్టికర్త రకరకాల పశు పక్ష్యాదులని సృజించాడు. తరువాత ఆయన ప్రపంచాన్ని రక్షించడం కోసం మనుష్యులని సృజించ బోయాడు. పశు పక్ష్యాదులు వ్యతిరేకించాయి వారి ఉద్దేశ్యంలో అలాంటి అవసరం లేదు.
చివరికి సృష్టికర్త ఏం చేసాడు? ఈ కథే "మన అందాల ప్రపంచం"

ఈ క్రమణికలో ఇతర పుస్తకాలు:
ఒక పెద్ద సమస్య • రోన్డూ - ముక్కీ • నౌకా విహారం • చిన్నారి సాలీడు

అనేక భారతీయ భాషలలో ప్రచురితమయి, ఉత్తేజింప చేసే అద్భుతమైన కథలకోసం దర్శించండి **www.prathambooks.org**

మా పుస్తకాలు ఇంగ్లీషు, హిందీ, తమిళం, తెలుగు, కన్నడ, మరాఠి, గుజరాతి, బెంగాలి, పంజాబి, ఉర్దూ మరియు ఒరియా భాషలలో లభ్యమవుతాయి.

**PRATHAM BOOKS**

అతి తక్కువ ధరలలో అత్యంత విలువైన బాలల సాహిత్యాన్ని, భారతీయ భాషలలో అందించే స్వలాభాపేక్ష లేని ప్రచురణ సంస్థ ప్రథమ్ బుక్స్.

ISBN 81-8263-678-7

Age Group: 7-10 years
Mana Andala Prapancham (Telugu)
MRP: Rs. 20.00